APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com
prasadkvrmjmc@gmail.com

# Press Note

## ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ పొదుపు ప్రదర్శనకు విశేషస్పందన

విశాఖపట్నం,డిసెంబరు 14, జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) మూడు రోజులపాటు నిర్వహించిన విద్యత్ పొదుపు ప్రదర్శనకు విశేష స్పందన లభిందింది. ఆదివారం సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ ప్రారంభించిన ప్రదర్శన మొదటిరోజు పాఠశాలల పిల్లలకు, సంస్థ సిబ్బందికి అనుమతించారు, తరువాత రెండురోజులు ప్రజల సందర్శనార్థం ఉంచారు. చివరి రోజైన మంగళవారం ప్రదర్శనకు సూమారు 500 మంది సందర్శించారు. సందర్శకుల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న పలు విశ్వవిద్యాలయాలు ,కళాశాలలనుంచి వచ్చినవారు ఉన్నారు. ప్రదర్శన సందర్శనకు వచ్చిన వారికి సంస్థ సీజీఎం (ఓ అండ్ సీఎస్) బి.రమేష్ ప్రసాద్, డి.ఇ. (ఇ.ఏ) వి.ప్రకాశరావు, తదితరులు విద్యుత్ పొదుపు మార్గాలు అత్యాధునికంగా వచ్చిన పరికరాలను చూపించారు. విద్యుత్ పొదుపుతో పాటు ఎక్కువకాలం మన్నిక ఉండే ఎల్.ఇ.డి. పరికరాలు, సి.ఎఫ్.ఎల్ బల్బులు గురించి వివరించారు. ఈ ప్రదర్శనలో ఉంచిన యూని పవర్ సోలార్ విద్యుత్ పరికరాలు, విద్యుత్ దీపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రదర్శన రెండోరోజు గీతం విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ , ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చివరిసంవత్సరం చదువుతున్న 50 మంది విద్యార్థిని విద్యార్థులు ఆ విభాగం ప్రొఫెసర్ సరస్వతీ దేవీ ఆధ్వర్యంలో ప్రదర్శన తిలకించారు. సంస్థ జనరల్ మేనేజర్ (ఎనర్జీ ఆడిట్) కె.వి.వి.సత్యన్నారాయణ ఈ సందర్భంగా వారికి సంస్థలో అమలుజరుగుతున్న విద్యుత్ పొదుపు చర్యలగురించి వివరించారు. సంస్థలోని ఐ.ఏ.ఎం.ఆర్., స్కాడా విభాగాలను సందర్శించారు. విద్యార్థులు ఇంధన పొదుపుకోసం కొత్తగా రూపొందించిన పరికరాలను సందర్శించి వివరాలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో డి.ఇ. (ఇ.ఏ.) వి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శనలో ఉంచిన గ్రాండ్ ఫోస్ ఎనర్జీ సేవింగ్ పంపులు, విద్యుత్ ఆదాచేసే సీఆర్ఐ పంపులు పలువురిని ఆకట్టుకున్నాయి. విశాఖపట్నం జిల్లాలో దేశంలోనే ప్రప్రధమంగా ఇంటింటికి ఉచితంగా సీఎఫ్ ఎల్ బల్బులు పంపిణిచేసిన ఓస్రామ్ ఇండియా లిమిటెండ్ ఏర్పాటుచేసిన స్టాల్‌కు సందర్శకులనుంచి మంచి స్పందన కనిపించింది. ఓస్రామ్ ఇండియా కంపెనీ ప్రతినిధి రాజు మాట్లాడుతూ జిల్లాలో పంపిణిచేసిన విద్యుత్ ఆదాచేసే బల్బులతో 30 మేగావాట్ల విద్యుత్ పొదుపు జరిగిందని తెలిపారు. సీఎఫ్ఎల్ బల్బులతో విద్యుత్ ఎలా ఆదాఅవుతుందో సందర్శకులకు ప్రయోగాత్మకంగా వివరించారు.బీఇఇ లేబుల్లుకలిగిన సీఆర్ఐ పంపులు 339 మోడల్లు ఉంచారు.ప్రదర్శలో డి.పి.ఇ. డి.ఇ. పి.కొండలు, డి.పి.ఇ, ఎ.డి.ఇ. ఏ.సత్యన్నారాయణ, ఏ.ఇ., ఎస్.కె. అజముల్లా, కె.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL/Corporate Office/Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam city/District./
Srikakulam/Vizianagaram/Rajamundhry/
Eluru/Kakinada..

PNo: CCW/APEPDCL/Issued on Date:14-12-10